నమస్తే

నమస్తే NAMASTHE NEWS


# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ కేంద్ర సమన్వయ కర్తగా... డాక్టర్ సి రమేష్ కుమార్ నియామకం



**నమస్తే న్యూస్ / కొల్లాపూర్ ఫిబ్రవరి 3:**ఃఅ– ప్రభుత్వ డిగ్రీ కళాశాల కొల్లాపూర్ ప్రిన్సిపాల్ ఇటిక్యాల రామరాజు యాదవ్ యూనివర్సిటీ కి పంపిన ప్రతిపాదనలను అమోధించి యూనివర్సిటీ కళాశాల లో కెమిస్ట్రీ సబ్జెక్టు లో సహాయ ఆచార్యులు గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ సి. రమేష్ కుమార్ ను కొల్లాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అబ్యాసకుల అధ్యయన కేంద్ర సమన్వయ కర్త గా నియమిస్తూ యూనివర్సిటీ శనివారం ఉత్తర్వులు జరిచేసింది. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉదయం 11 గంటలకు రమేష్ బాధ్యత లు చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా కళాశాల లో రమేష్ కు సన్మానం చేశారు . ఈ కార్యక్రమం లో ఓపెన్ డిగ్రీ విద్యార్థులు, కౌన్సిలర్స్, స్టాఫ్ పాల్గొని విజయవంతం చేసారు . గతం లో 7 ఇయర్స్ నుండి కోఆర్డినేటర్ గా విధులు నిర్వహించిన రామరాజు యాదవ్ మీదట అధ్యయన కేంద్ర డైరెక్టర్ గా విధులు నిర్వహించనున్నారు.

మన తెలంగాణ
అక్షరం సాక్షిగా ఇది ప్రజల పక్షం

# ఓపెన్ వర్సిటీ అధ్యయన కేంద్రం సమన్వయకర్తగా రమేష్



మన తెలంగాణ/ కొల్లాపూర్ రూరల్ : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటి కొల్లాపూర్ అధ్యయన కేంద్ర సమన్వయకర్తగా డాక్టర్ సి.రమేష్‌కుమార్‌ను నియమిస్తూ యూనివర్సిటి ఉత్తర్వులు జారి చేసింది. ఈ సందర్భంగా శనివారం అధ్యాపకులు డాక్టర్ సి.రమేష్‌కుమార్ డా బిఆర్ అంబేద్కర్ యూనివర్సిటి కొల్లాపూర్ అధ్యయన కేంద్ర సమన్వయ కర్తగా బాధ్యతలు చేపట్టారు. ఆయన మాట్లాడుతూ కళాశాల ప్రిన్సిపాల్ ఇటిక్యాల రాయరాజు యాదవ్ యూనివర్సిటికి పంపిన ప్రపోజల్‌ను ఆమోదించి కొల్లాపూర్ అధ్యయన కేంద్ర సమన్వయకర్తగా బాధ్యతలు అప్పజెప్పినందుకు యూనివర్సిటి అధికారులకు, ప్రిన్సిపాల్ ఇటిక్యాల రామరాజుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అద్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# కోఆర్డినేటర్‌గా రమేష్‌కుమార్

కొల్లాపూర్: పట్టణంలోని డాక్టర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్ కో ఆర్డినేటర్‌గా డాక్టర్ సి.రమేష్‌కుమార్ నియమితులయ్యారు. శనివారం ఆయనకు నియామక పత్రాలను ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామరాజుయాదవ్ అందజేశారు.





